క్లుప్తంగా

శబరిమలకు భక్తుల పయనం



ఎస్.అన్నవరం నుంచి శబరిమలకు బయలుదేరిన భక్తులు

తుని రూరల్: ఎస్.అన్నవరం నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు పయనమయ్యారు. బుధవారం గురుస్వామి చోడిశెట్టి కన్నాప్రకాష్ ఆధ్వర్యంలో 50 మంది భక్తులు ఇరుముడిలు కట్టుకుని తుని రైల్వేస్టేషన్ వరకూ పాద యాత్రగా వెళ్లి అక్కడ నుంచి రైలులో వెళ్లారు. 30 ఏళ్ల నుంచి ఏటా శబరిమల వెళుతున్నట్టు గురుస్వామి తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

శంఖవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు అన్నారు. గౌరంపేట గ్రామంలో బుధవారం పంచాయతీ సిబ్బంది రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్త, వ్యర్థాలను తొల గించారు. డ్రైన్లలో పూడికను తీయించారు. గ్రామం నలుమూలల బ్లీచింగ్ చల్లారు. దోమల మందు పిచికారీ చేశారు. సర్పంచ్ ఏసుబాబు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రతే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు.

400 మందికి వైద్య పరీక్షలు

ఏలేశ్వరం: లింగంపర్తిలో బుధవారం నిర్వహిం చిన వైద్యశిబిరంలో సుమారు 400 మందికి వైద్యపరీక్షలు చేశారు. జనసేన పార్టీ నియోజ కవర్గ కన్వీనర్ వరుపుల తమ్మయ్యబాబు, మం డల అధ్యక్షుడు పెంటకోట మోహన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శిబిరంలో కార్డియాలజీ, సుగర్, బీపీ, కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు అనంత్, రాజేష్ పరీక్షలు చేసి మందులు అందజే శారు. పార్టీనాయకులు నల్లల రామకృష్ణ, దానం శేషారావు, పలివెల వెంకటేష్, వరుపుల సాయికి రణ్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

గోకవరం: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 108 సిబ్బంది ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు వినతి పత్రం అందజేశారు. బుధవారం గోకవరం, దేవీపట్నానికి చెందిన సిబ్బంది స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకుని తమ సమస్యలను వివరించారు. ఈ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు తదితరులు ఉన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

కోటనందూరు: రైతులకు న్యాయం చేయాలని డిమాండు చేస్తూ బుధవారం టీడీపీ నేతలు నిర సన చేపట్టారు. తుని నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జి యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆం దోళన చేశారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎంఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం

గోకవరం: స్థానిక సంజీవయ్యనగర్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాలు ఆవరణలో బుధవారం మహా జన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) ఆవిర్భావ దినో త్సవ వేడుకలను నిర్వహించారు. మండలాధ్య క్షుడు గరబారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి చింతాటి వెంకన్న, బీసీ నాయకుడు తలారి రాంబాబు, ఎస్టీ నాయకుల సోదె వెంకన్న, చింతాటి వెంకన్న తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బొద్దపాటి వీరచంద్రం, ములపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం సరికాదు

జగ్గంపేట: కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం సరికాదని టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. జగ్గంపేటలో బుధవారం ఆయన నిరసన వ్యక్తం చేశారు.

స్మారక అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

జగ్గంపేట: సావిత్రీబాయి పూలే స్మారక అవార్డు గ్రహీతలకు జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల సంఘం భవ నంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో కోనేటి వీధి పాఠశాల ప్రధానోపా ధ్యాయిని మండపాక మేరీ సువార్త, జగ్గంపేట టీచర్ కాలనీలో సహోపాధ్యాయిని బొమ్మన గౌరి, కాట్రావులపల్లి కొత్తపేటలో ప్రధానో పాధ్యాయిని కె.అనితలను మాజీ డిస్ట్రిక్ గవ ర్నర్ కొత్త కొండబాబు, సమ్మెట సాయిరాం, వాకర్స్ అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి వెంకట శాస్త్రి తదితరుల చేతుల మీదుగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే చాలు ఇంటికే పథకాలు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గ్రామాల్లో నూతన పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారుల్లో ఆనందం



గోకవరంలో నూతన పింఛను లబ్ధిదారులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



యర్రవరంలో పింఛన్లు అందజేస్తున్న జెడ్పీటీసీ రామకుమారి



మల్లేపల్లిలో లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ దొరబాబు



మునసలయ్యకు పింఛను నగదు అందిస్తున్న గ్రామ వలంటీర్ దేవుడు

గోకవరం: అర్హత ఉంటే చాలు పథకాలన్నీ ఇంటి ముంగిటకు వచ్చే ఏర్పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరం మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం నూతన పింఛన్లు పంపిణీ కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి నూతనంగా పింఛన్ల లబ్ధిదారులకు తినిపిం చారు. అనంతరం వారికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పింఛనుదారులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రూ.250 పెంచుతూ పోతున్నార న్నారు. గత ప్రభుత్వంలో అర్హత ఉండి పింఛను పొందాలంటే జన్మభూమి కమిటీ చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. కానీ ప్రస్తుతం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పింఛను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అర్హత ఉండి పింఛను అందని వారు ఉం టే సచివాలయంలో సంప్రదిస్తే వారికి పింఛను అం దుతుందన్నారు. ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, పార్టీ మం డల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్నదొర, ఎస్సీసెల్ రాష్ట్ర కార్య దర్శి వరసాల ప్రసాద్, నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, సుంకర వెంకటరమణ, నరాల శెట్టి సర్వయ్య, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, తోలేటి రాంప్రసాద్ పాల్గొన్నారు.

పథకాలు నూరు శాతం అమలు

జగ్గంపేట: పథకాలను నూరుశాతం అమలు చేసి వా టిని లబ్ధిదారులకు అందజేయడంలో తమ ప్రభుత్వం ముందంజలో ఉందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. జగ్గంపేట ఏఎంసీ కార్యాలయంలో బుధ వారం నూతన పింఛన్ల పంపి ణీ కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగు లతో కలిపి జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 34,858 మందికి పింఛన్లు అందజేశామన్నారు. వైఎ స్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఒమ్మి రఘు రాం, ఎంపీపీలు చలగళ్ల దొరబాబు, అత్తులూరి నాగ బాబు, తోట రవి, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఉప సర్పంచ్ రాజా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గండేపల్లి: అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఇంటి ముంగిటకే పింఛను అందుతుందని గండేపల్లి ఎం పీపీ చలగళ్ల దొరబాబు తెలియజేశారు. మల్లేపల్లిలో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం లబ్ధిదారు లకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. తాళ్లూ రులో కాకినాడ జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు ఒబిన్ని వీరబాబు, ఎంపీటీసీ బెల్లారి రాం బాబు, సీతాద్రిరావుపేటలో సర్పంచ్ సురేష్ తదిత రులు లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేశారు.

పింఛన్ల పెంపుతో పేదలకు మేలు

ఏలేశ్వరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు పెంపుతో పాటు కొత్తవి మంజూరు చేయడంతో పేదలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు నీరుకొండ రామకుమారి అన్నారు. యర్రవరం గ్రామంలోని పం చాయతీ కార్యాలయం వద్ద బుధవారం సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నీరుకొండ సత్యనారాయణ, దాసరి ర మేష్, నీరుకొండ అర్జునరావు, రామిశెట్టి వెంకటర మణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత ఉన్న అందరికీ పింఛనులు

తుని: ప్రభుత్వం అర్హత ఉన్న అందరికీ పింఛన్లు మంజూరు చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. బుధవారం తుని పట్టణం పొగాకు సత్రంలో కొత్తగా మంజూరైన 178 పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిష నర్ ప్రసాదరాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాబు,మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, వెం కటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ అన్నవరం శ్రీను, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ ఆస్పత్రికి వెళ్లి.. పింఛను అందించి..

తొండంగి: కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధునికి గ్రామ వలంటీర్ పింఛను అందించారని ఎంపీడీఓ పసుపులేటి సతీష్ తెలిపారు. కోదాడ-2 గ్రామ సచివాలయం పరిధిలో వాకదారిపేట గ్రామా నికి చెందిన వృద్ధుడు అంబుజాలపు మునసలయ్య ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోవడంతో కాకినాడ అరుణ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. పెంచిన పింఛనను వలంటీర్ పేకేటి దేవుడు కాకినాడ వెళ్లి వృ ద్ధునికి అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ వలంటీర్‌ను గ్రామ సర్పంచ్ బుర్తి రత్నకు మారి, వైఎస్సార్ సీపీ పంచాయతీ కన్వీనర్ బుర్తినా ని, ఎంపీటీసీలు అభినందించారు.

ఆసుపత్రిలో బేబీ చైల్డ్ కేర్ యూనిట్ ప్రారంభం

తుని: ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ గ్రూపు ఏర్పాటు చేసిన బేబీ చైల్డ్ కేర్ యూనిట్ (ఎస్ఎ న్‌సీయు)ను మంత్రి రాజా ప్రారంభించారు. నవజాత శిశువులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తా యన్నారు. సర్వీసెస్ జోనల్ మేనేజరు జి.గంగరాజు, సూపరింటెండెంట్ స్వప్న, ఏఎంసీ చైర్మన్ మాకినీడి బాబు, ఎంపీపీ బొప్పన రాము, ఏలూరి బాబు, పోతల రమణ, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వ రరావు, వర హాలబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణ్, దొరబాబు పాల్గొన్నారు.

న్యూటన్ జయంతి

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల క్యాంపస్‌లో న్యూటన్ జయంతిని బుధవారం నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ న్యూటన్ ఒక ఆంగ్ల, గణిత, భౌతిక, ఖగోళ శాస్త్రవేత్తగా, వేదాంత, రచయిత, సహజ తత్వవేత్తగా గుర్తింపుపొందన్నారు. వైజ్ఞానిక విప్లవా నికి శ్రీకారం చుట్టిన శాస్త్రవేత్త అని ఎలక్ట్రికల్ ఇంజి నీరింగ్ విభాగాధిపతి కె.మనోజ్‌కుమార్ రెడ్డి తెలి పారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజే శారు. ముందుగా న్యూటన్ చిత్రపటానికి పూలమా లలవేసి ఘనంగా నివాళులర్పించారు. పీఎస్‌వీవీ ఎస్ కుమార్, ప్రొఫెసర్ ఉమా ఫణీంద్ర కుమార్, గ్రంథాలయ అధికారి కేవీ రమణ పాల్గొన్నారు.

నేడు కొత్త పింఛన్ల పంపిణీ

కిర్లంపూడి: వైఎస్సార్ పింఛను కానుక సంబరాల్లో భాగంగా గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొత్త పింఛన్లు పంపిణీ కార్యాక్రమా నికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు హాజరవుతున్నారని ఎంపీపీ తోట రవి తెలిపారు.

ఉత్సాహంగా సంక్రాంతి క్రీడా సంబరాలు



తునిలో సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న సీపీ సుధారాణి

తుని: శ్రీప్రకాష్ మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యం లో సంక్రాంతి క్రీడా సంబరాలు బుధవారం మొద లయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడ లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి ప్రారంభించారు. పండుగ సమయంలో యువత పేకాట, గుండాట, కోడి పందాలు తదితర వసనాల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు ఆదేశాల మేరకు సంబ రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సుధారాణి అన్నారు. ఈ సందర్భంగా బాలురుకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాలికలకు ముగ్గులు, లేమెన్ స్పూ, స్లోసైక్లింగ్, టగ్ ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్, షటిల్ పోటీలు నిర్వహిస్తున్నారు. యువత పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనాలని తుని పట్టణ సీఐ నాగ దుర్గారావు కోరారు. ఈ నెల7న జరిగే ముగింపు ఉత్సవాలకు మంత్రి దాడిశెట్టి రాజా ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, ఏలూరి బాబు, రేలంగి రమణాగౌడ్, పామర్తి మహేష్, షేక్ ఖ్వాజా తదిత రులు పాల్గొన్నారు.

సత్రం అభివృద్ధికి సహకారం అందిస్తా

- రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- కొలువుదీరిన గాంధీ సత్రం పాలకవర్గం
- ధర్మకర్తలు, చైర్మన్ల ప్రమాణ స్వీకారం



తునిలో ప్రమాణ స్వీకారం చేస్తున్న గాంధీసత్రం పాలకవర్గం

తుని: మహాత్మా గాంధీజీ బస చేసిన సత్రం అభివృ ద్ధికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీ సత్రం కల్యాణ మండపంలో కార్యనిర్వాహణాధికారి పి.వి శ్వనాథరాజు అధ్యక్షతన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. చైర్మన్‌గా అనిశెట్టి సూర్యచ క్రరెడ్డి, ధర్మకర్తలుగా చుక్కా ఈశ్వరమ్మ, బోడపాటి లోవతల్లి, ఆడారి లక్ష్మి, కొండా వెంకట్రావు, భీమన ఈశ్వరరావులతో విశ్వనాథరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పాలకవర్గా నికి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ సూర్యచక్రరెడ్డి, ధర్మకర్తలను శాలువాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా రాజా మాట్లాడుతూ పేదల కోసం ఏర్పాటు చేసిన గాంధీ సత్రం ఆదాయ వనరులను పెంచేం దుకు సమష్టిగా కలిసి పని చేయాలన్నారు. టీడీపీ హయాంలో ఆదాయాన్ని దోచుకున్నారని, పేదల కోసం పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్ సీపీలో అం దరి కంటే సూర్యచక్రరెడ్డి సీనియర్‌తో పాటు ఎన్నో కష్టాలు, కేసులను తట్టుకున్న నాయకుడన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణితో కలిసి సత్రం అభివృద్ధి చేయాలన్నారు. మంత్రి రాజా సూచనల మేరకు అందరి సహాయ సహకారంతో గాంధీసత్రం ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తామని చైర్మన్ సూర్యచక్రరెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఏలూరి సుధారాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బారాయుడు, ఎంపీపీలు లగుడు శ్రీనివాస్, బొప్పన రాము, అంగూరి అరుణ్‌కుమార్, తుని పట్టణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రేలంగి రమణాగౌడ్, పోతల రమణ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజక వర్గం అధ్యక్షుడు ఏలూరి బాబు, లోవ మాజీ చైర్మన్లు బొంగు ఉమారావు, లాలం బాబ్జీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్ ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, నాయకులు కలిదిండి సత్యనారాయణ రాజు, సకురు నాగేంద్ర నెహ్రూ, పోతల లక్ష్మణ్, కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో సంక్షేమ వెలుగులు

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- జి.మునసలయ్యపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



గొల్లమునసలయ్యపేటలో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

తొండంగి: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర రోడ్లు భవ నాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. బుధ వారం మండలంలోని గొల్ల మునసలయ్యపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులతో కలిసి మంత్రి గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథ కాలు వివరించి, వారు పొందుతున్న లబ్ధిని తెలి యజేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.

వాలీబాల్ కోర్టు ప్రారంభించిన మంత్రి రాజా

జి.మునసలయ్యపేటలో గ్రామ యువత ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. ఈ వాలీబాల్ కోర్టు ఏర్పాటుకు మంత్రి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిం చారు. కార్యక్రమంలో తుని వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, ఎంపీపీ అం గుకూరి అరుణ్‌కుమార్, వైస్ ఎంపీపీ నాగం గం గబాబు, పార్టీ మత్స్యకార విభాగం తుని నియో జకవర్గ కన్వీనర్ మేరుగు ఆనందహరి, పార్టీనా యకులు గాబు రాజు, దూలం బాబూరావు, దూలం నూకరాజు, అంబుజాలపు గంగరాజు, సేనాల సత్తిబాబు, యాదాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకులు, కార్యకర్తల చేరిక

తొండంగి: తొండంగి మండలం కోన ప్రాంతం గొల్ల మునసలయ్యపేటలో బుధవారం రాత్రి మం త్రి రాజా సమక్షంలో గ్రామంలో టీడీపీకి చెందిన నాయకులు యాదాల రమణ, యాదాల గోవిం దు, దూలం గోపాలకృష్ణలతోపాటు మరో 40 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి వారికి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వా నించారు. రెండు రోజుల క్రితం 50 మంది వైఎ స్సార్ సీపీలో చేరగా బుధవారం మరో 40 మం దికి పైగా వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు.

తాళ్లూరులో నేటి నుంచి రీసర్వే

గండేపల్లి: తాళ్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం మీ భూమి-మా హామీ కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చిన్నారావు మాట్లా డుతూ నేటి నుంచి గ్రామంలో సర్వే జరుగుతుందని రైతులు సహకరించాలన్నారు. కాకినాడ జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యులు ఒబిన్ని వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎంపీటీసీ బెల్లారి రాంబాబు, సర్పంచ్ ఎస్.వీరబాబు, మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శిరీష, రెవెన్యూ అధికారులు ప్రదీప్, లక్ష్మి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ యాక్ట్ 30 జీఓను రద్దు చేయాలి

ప్రత్తిపాడు: పోలీస్ యాక్ట్ 30 జీఓను రద్దు చేయాలని బీజేపీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శింగిలిదేవి సత్తిరాజు కోరారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీఓ లేని సమయంలోనే ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామ దేవతల తిరునాళ్లు, శ్రీరామ నవమి పూజలు, హిందూ దేవుళ్ల ఊరేగింపులు, సంక్రాంతి సంబ రాలు, వివాహ ఊరేగింపులకు, ప్రభుత్వ అధికారు లకు వినతులు సమర్పించేందుకు కూడా వీలు లేని పరిస్థితులు కల్పించారన్నారు. దేనికైనా అనుమతులు తప్పనిసరి చేసినపుడు ప్రత్యేకంగా ఈ జీఓ అమలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చీకటి జీఓను రద్దు చేయాలని శింగిలిదేవి సత్తిరాజు కోరుతున్నారు.

దేవీచౌక్ ఆలయ వెండి గోపురం ఆవిష్కరణ


- రూ.30 లక్షల విలువైన 45 కిలోల వెండితో తయారీ
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు

గోకవరం: స్థానిక దేవీచౌక్ ఆలయంలో అంతరా లయం వెండి గోపురాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. భక్తుల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షలతో 45 కిలోల వెండితో దేవీచౌక్‌లోని అంతరాలయానికి వెండి తాపడం చేయించారు. ఈ గోపురాన్ని బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆల యంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ఆరవిల్లి సీతారామాచార్యులు, వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గోపురం ఆవిష్కరణ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు దాసరి తమ్మన్నదొర, దాసరి రమేష్, సుంకర వీరబాబు, చింతల అనిల్‌కుమార్, సుంకర వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సైతం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

అనధికార క్వారీలు, బ్లాస్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు



ఎస్.పైడిపాలలో నల్లరాయి క్వారీని పరిశీలిస్తున్న అధికారులు

రౌతులపూడి: అనధికార నల్లరాయి క్వారీలు, బ్లాస్టింగ్ నిర్వహణ చేపడితే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులు మేరకు కలెక్టరు ఆదేశాల మేరకు బుధ వారం ఎస్.పైడిపాల సర్వే నంబరు-15, జల్దాం ప్రాంతంలో నిర్వహిస్తున్న పలు నల్లరాయి క్వారీ లను రెవెన్యూ, పోలీసు, మైనింగ్‌శాఖ అధికారు లతో సంయుక్త తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమ తులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నల్లరాయి క్వారీ నిర్వహించిన రవాణా చేపట్టిన, బ్లాస్టింగ్ నిర్వహించిన చట్టపరమైన చర్యలు ఉం టాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తుని రూరల్ సీఐ సన్యాసినాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.విష్ణువర్ధనరావు, ఏజీ శ్రీనివాసరావు, వీఆర్ఓ షేక్ బాబ్జి, సర్వేయర్ గోవింద్, కోటనం దూరు పోలీసులు పాల్గొన్నారు.

అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ



తునిలో కేక్ కట్ చేస్తున్న ఎంఈఓ గీతాదేవి



ఏలేశ్వరంలో వేడుకలో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులు, సిబ్బంది

తుని రూరల్: అంధులకు అక్షర జ్ఞానాన్ని ప్రసా దించిన లూయిస్ బ్రెయిలీ జీవితం ఆదర్శనీ యమని మండల విద్యాశాఖ అధికారి పరవాడ గీతాదేవి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని బుధవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గీతాదేవి మాట్లాడుతూ అంధు లకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అన్నారు. వైకల్యాన్ని జయించి ప్రపంచ అంధులకు అక్షర జ్ఞానాన్ని అందించాడన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలసి ఎంఈఓ కేక్ కట్ చేశారు. ఐఈఆర్‌పీ ఎస్.నాగేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: అంధులకు లిపిని సృష్టించిన లూయిస్ బ్రెయిలీ జయంతిని పట్టణంలో బుధవారం ఘనం గా నిర్వహించారు. స్థానిక భవిత కేంద్రంలో టీచర్లు సరస్వతి, వాణిపద్మజ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యా ర్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. వారు మాట్లా డుతూ లిపిని సృష్టించిన లూయిస్ బ్రెయిలీ అం ధుల దైవమన్నారు. అంధులు అన్ని రంగాల్లో రాణించడానికి బ్రెయిలీ ప్రధానకారణమన్నారు. బ్రెయిలీకి అంధులు రుణపడి ఉంటారన్నారు. బ్రెయిలీని అంధులు ఆదర్శమన్నారు.

కోటనందూరు: స్థానిక నాన్‌భవిత కేంద్రంలో అం ధుల లిపి పితామహుడు లూయిస్ బ్రెయిలీ జయం తిని బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, భవితకేంద్రం సిబ్బంది బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దివ్యాంగ విద్యార్థులతో కేక్ కట్ చేయించి అందరికీ పంచారు. అంతకు ముందు దివ్యాంగ విద్యార్థులకు నిర్వహిం చిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజే శారు. హెచ్ఎం రామకృష్ణ, అర్జునరావు, దాడి శివ, శ్రీనివాసరావు, సీఆర్పీలు బాబ్జీ, శేఖర్, ఐఈఆర్పీలు రాంబాబు, కమల తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక దాసరి వారి వీధిలోని భవిత కేం ద్రంలో బుధవారం బ్రెయిలీ లిపి కర్త లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి దివ్యాంగ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంధులకు ఆయన చేసిన సేవలను భవిత కేంద్రం టీచర్లు సత్తి బాబు, ఎస్తేరు రాణి, మణి వివరించారు. కార్యక్ర మంలో భాగంగా ఆర్‌సీఎమ్ చర్చి పాస్టర్ సీహెచ్ మనోజ్ దివ్యాంగ విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసు

కోటనందూరు: పల్లెల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ లగుడు శ్రీనివాసు సూచించారు. బుధవారం బొద్దవరంలో సర్పంచ్ వేగి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఆర్బీకేఎస్‌పీ గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడు తూ గ్రామాల్లో దీర్ఘకాలంగా తిష్ట వేసిన సమస్యలను గుర్తించి వాటిని ప్రాధా న్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. పల్లెల సమగ్ర అభివృద్ధికే సీఎం జగన్ సచివాలయ వ్యవ స్థను తీసుకొచ్చారన్నారు. గత తొమ్మిది నెలల్లో గ్రామంలో జరిగిన అభివృద్ధిని, సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అధికా రులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కేఓ అగ్ర హారం, పాతకొట్టాం, కొత్తకొట్టాం, కేఈ చిన్న య్యపాలెం, ఎస్సార్‌పేట, అప్పలరాజుపేట గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. పంచాయతీ కార్యదర్శులు రాజానాగేశ్వరరావు, భవానీ, చైతన్య వృద్వీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.